# జీవన వేణియ

అపర్ణ అప్పుడే తనకు మిత్రురాలు వ్రాసిన వుత్తరం చదువుతోంది. ఆమె పలుచని పెదవులు అందంగా నవ్వుకున్నాయి. మిత్రురాలు సావిత్రి యిలా వ్రాసింది, జాబుచివర.

"నవవధువుగా సింగారించుకొన్నప్పుడు నీ అందం ఎంత యినుమడించిందో చూడాలని ఎంతో ఆశపడ్డాను. కానీ, వీలుపడలేదు. ఇప్పటికి ఆ పెళ్ళినాటి సింగారం నీలో తళతళమంటూనే వుండవుంటుంది. నీ వీ లెటర్ చదువుతూంటె మీ దొరగారు కోపంతో అలకపాన్పు ఎక్కుతారేమో! మరి వుంటా.

నీ స్మృతిపథంలో నడిచిపోతూన్న

సావిత్రి.

అపర్ణ ముఖంలో సిగ్గు పూచింది. దొరగారట! కోపం వస్తుందట! చూచినట్లె వ్రాంసిది తమాషా లొలికించుతూ. మధురోహాలతో అపర్ణ మనసు పులకరించిపోయింది. ఆయన చూశారంటే యింకా వేళాకోళం పట్టిస్తారు. 'అందరికీ నీ అందం పొగడటమే పని' అని యిదివరకే వెక్కిరిస్తున్నారు. ఈ వుత్తరం ఆయనకి కనపడకుండా దాచెయ్యాలి అనుకుంది.

తెల్లని బెనారస్ చీరె కట్టిన అపర్ణ ఆ లేఖని పుస్తకాల అడుగున దాచేసింది. మెల్లగా పెరటిగుమ్మం తలుపు తెరచి, పెరట్లోవున్న నూతి గట్టుమీద కూర్చుండిపోయింది, పుచ్చపువ్వులా వున్న వెన్నెలను చూస్తూ. ఆమె తలపులు వింతగా సాగిపోతున్నాయి. "చంద్రం దొరకటం నీ అదృష్టం తల్లీ," అంది మేనత్త. నిజంగా అంతేనేమో! వారికి తెలుపంటే యిష్టమని తెల్లటి చీరను చుట్టుకొన్నానట. అత్తయ్యగారెంత భావాన్ని దాచి ఆమాట అన్నారో! 'ఏమిటి? నిజంగా! తెల్లని బెనారసు పట్టుచీర! తెల్లని జాకెట్టు! వెన్నెలకూడ తెలుపే. తెల్లని చీరెలో నీవు రతీదేవిలా వుంటావు! వెన్నెల కరిగివచ్చి నీ రూపంలో వెలిసింది,' అంటూంటా రాయనగారు. ఏమి టసలు! అందరికళ్ళకీ అంత అందంగా కనిపిస్తున్నానా నేను!

వెన్నెల వెల్గులో తళుకులీనుతూన్న చెవిపోగులు అపర్ణ చెక్కిళ్ళలో తమ

యలమంచిలి ఝాన్సీలక్ష్మి

మిలమిల్ల సొగసు చూచుకొని మెరిసి పోయాయి. చిరుగాలి కెరటం ఒకటి ఆమె ముంగురుల్ని నృత్యం చేయించి పారిపోయింది. ఏదో తీయని మధుర భావం ఆమెని గిలిగింతలు పెట్టింది.

"పాలరాతి ప్రతిమనుకున్నానే! పుచ్చపువ్వులాంటి వెన్నెల్లో రహస్యం చెప్పుకుంటూన్న నిన్ను చూచి!" అంటూ వచ్చి చంద్రం ఆమె పక్కనే కూర్చున్నాడు. అపర్ణ ఆ మాటలకు అనిర్వచనీయమైన ఆనందానుభూతికి లోనై పరవశత్వంతో సిగ్గులచిలుకలా మౌనంగా వుండిపోయింది.

"ఇంత అందంతో ఎందుకు మలచాడంటూ వపూ! నిన్ను బ్రహ్మదేవుడు!" చంద్రం ఆమె చుబుకం పట్టి పైకెత్తి ఆమెను తనవేపు త్రిప్పుకున్నాడు. అపర్ణ కపోలాలు రాగరంజితాలయి నయ్. "మీకోసమే అన్న భావం ఆమె కళ్ళల్లో కదిలింది."

"అంత సిగ్గయితే ఎలా రాణీగారికి! రేపు మా యింటికొస్తే రోజుకొక మాటంటావనుకుంటా! మీ యింటి దగ్గరే యిలా వుంటే ఎలా చెప్పు!" అన్నాడు చంద్రం ఆమె కళ్ళల్లోకి చూస్తూ.

"రాజాగారున్నారుగా! రాణీగారి తరపున!" మహతీ తంత్రి మ్రోగుతున్న గీతంలా మ్రోగింది ఆమె కంఠం.

"ఆ! భలే. మాటలువచ్చున్నమాట తమరికి" అంటూ చంద్రం అపర్ణ ముంగురులు సవరించాడు.

అపర్ణ సిగ్గుతో ముకుళించుకు పోయింది. అతని కళ్ళల్లోకి చూడలేక తన నేత్రాలను క్రిందికి దింపుకొంది. చంద్రం నవ్వుతూ ఆమె పైట చెరగును తీసికొని యిద్దరి ముఖాలకీ అడ్డుపెట్టి "అపూ! చందమామ చూడు ఎంత కవ్విస్తున్నాడో," అంటూ అపర్ణ ముఖాన్ని పైకెత్తాడు. విచ్చుతూన్న పూల రేకుల్లా ఆమె కనురెప్పలు పైకి లేచాయి. చంద్రం చిలిపి చేష్టలకు నవ్వుకుంది మనసులో. చంద్రం ఆమె నేత్రాల్లోకి చూస్తూ తన్మయుడై పోయాడు. "అపూ! అమ్మకి నచ్చావు నువ్వు!" అన్నాడు సంతోషాన్ని మిళితం చేసిన కంఠంతో. తెలుసు నన్నట్లు అపర్ణ కళ్ళెత్తి చూచింది, ఏదో అడగబోయింది.

"అత్తయ్యగారేమైనా పనిమీద వచ్చారా! లేక నన్నే చూడ్డానికి వచ్చారా!" భయం ధ్వనించిందా మాటల్లో.

"నాన్నగారు కట్నం తాలూకు డబ్బు నేను అడగటం లేదని అమ్మని పంపించారు. వద్దని ఆ యిద్దరికీ చెప్ప

టుము నాకు సాధ్యం కాలే దపూ!" బాధగా అన్నాడు చంద్రం. ఈ మాటలు వినేసరికి అపర్ణ ముఖం వివర్ణ మయిపోయింది. ముఖం క్రిం దికి వంచుకొని వుండటంవల్ల చం ద్రాని కేమీ కనిపించ లేదు. కాని అతని చేతుల్లో వున్న అపర్ణచేతులు వణుకు పుట్టినట్లు కదిలిపోయాయి. చంద్రం అది గమనించి ఆమె చేతుల్ని గట్టిగా పట్టుకొని నవ్వాడు. "ఎందుకంత భయం? వచ్చినప్పుడు యిస్తామని అంటే చాలు. అమ్మ వెళ్ళిపోతుంది. తరువాత నేను చూస్తా నపూ విషయ మంతా!"

వింతగా చూచిం దపర్ణ. "ఎన్నాళ్లు నాటక మాడమంటారు?" నెమ్మదిగా అడిగింది. ఆ ప్రశ్నకి జవాబు వెతుక్కు న్నాడు "అవును కొన్నాళ్ళకయినా యివ్వాలికదా!" అని సరిపెట్టు కున్నాడు. కాని ఆతని మనస్సుల్లో తల్లిదండ్రుల స్వరూపాలు మెదిలేసరికి కొంచెం అసహ్యించుకున్నాడు. తన వాళ్ళ నిజస్వరూపాలు ఎప్పటికప్పుడు చెప్పేద్దామని అనుకున్నా డేగాని, అపర్ణ నిర్మలవదనం చూచి, ఆమె అమాయకత్వాన్ని తలచుకుని చెప్ప లేకపోయా డిన్నాళ్ళూ.

"అమ్మది చాలా కరకు స్వభావం; లోపా లెన్నే స్వభావం వదినఅమ్మతో. కలిసి అసు నెం లుకూడా వుండలేక వేరుపడింది. డబ్బంటే నాన్నకి చెప్ప రానంత ప్రేమ - దానికోసం బంధు త్వాలే లెక్కచేయరు."

అపర్ణకంపించిపోయింది. భవిష్యత్తు అంధకార బంధురంగా కనిపించింది. తనది దిక్కులేని సంసారం. అయి దెకరాల సంసారంలోనుండి అయిదు వే లెలావస్తాయ్ అని ఆమె నిట్టూ ర్చిం౽. అశం శుభం తెలియని తమ్ముడు విజయ్. భగవాన్! నాన్న యింత కట్న మిస్తానని ఎందుకు మాట యిచ్చాడు? అని ఆమె మనస్సు వుడికి పోయింది. నాన్న జీవించివుంటే... అని ఆక్రోశించిం దామె హృదయం. అమాయకత్వంతో కాలం వెళ్ళదీసే అమ్మను తలచుకొని క్రుంగిపోయింది.

చంద్రం ఆమె వంకే చూస్తూ "లోపలికి వెళ్దామా అపూ! చలివే స్తోంది" అంటూ నిలబడ్డాడు. అతన్ని అనుసరించిం దపర్ణ. భోజనం వడ్డించింది.

అపర్ణ అత్తగారు రామభద్రమ్మ గారు అప్పటికే నిద్రపోయారు. విజయ్‌బాబు హాల్లో కూర్చుని చదువు కుంటున్నాడు. తల్లి శారదాంబగారి వంక సూటిగా చూడలేకపోయిం దపర్ణ. అన్నం తినలేకపోయింది, తల్లి ఎంత బ్రతిమాలినా.

గాజుల చప్పుడికి చంద్రం కళ్ళు తెరిచాడు. కిటికీలోంచి బయటికి చూస్తూ నిల్చుండిపోయిం దపర్ణ.

వెన్నెలంతా శూన్యంతో నిండి వున్నట్లు కనిపించిం దామెకు. ఎంత సేపో అలా నిలబడింది. "అపూ" అన్న చంద్రం పిలుపుతో యీ లోకానికి వచ్చింది. భారంగా అతని దగ్గరకు వెళ్ళింది.

"ఇంత బాధ పడతావనుకోలేదపూ!" అన్నాడు చంద్రం.

విషాదంగా నవ్విం దామె. అతని జుట్టులోకి వ్రేళ్ళు జొనుపుతూ బాధగా నిట్టూర్చింది.

"బాధపడటంకూడా మానవునికి జీవితంలో వుంటేగాని సుఖాని కున్న మాధుర్యం తెలియదు." గంభీరంగా అంది అపర్ణ.

అతడు ఆశ్చర్యంగా, అర్థం కాకుండాచూచాడు.

"నిజంగా మీరు దొరకటం నా అదృష్టం." అంది మళ్ళీ!

"నీ ధోరణి నా కర్థం కావటం లేదు అపూ!"

"మీ కర్థంకాని విషయం నాలో ఏ అణువులోనూ లేదు." అంది అపర్ణ దీపం వత్తిని తగ్గిస్తూ.

## 2

రామభద్రమ్మగారు వచ్చి మూడు రోజులు గడిచిపోయాయి. నాల్గో రోజున మర్యాదగానే కట్నం డబ్బు మాట ఎత్తిం దామె.

ఏం చెప్పాలో శారదాంబకు తోచ లేదు. ఎక్కడ తేవాలి డబ్బు! భర్త వున్నన్నాళ్ళూ ఏ లోటూ లేకుండా సంసారం గడచిపోయింది. దేనికీ యిబ్బంది పడనక్కర వుండేదికాదు. సంసారం గుట్టుగా సాగేది; అపర్ణ పెండ్లి వైభవంగానే చేశారు. ఆమె చాలా అమాయకురాలు. పిల్లలే ఆమెకు ప్రాణం. వాళ్ళకేదైనా జబ్బు చేస్తే ఆమె మనసు మనసులో వుండేది కాదు. ఓ రోగిలా ఆమె నీరసపడి పోయేది.

ఇప్పుడు శారదాంబకు అయిదువేలు ఎలా యివ్వాలో అర్థంకాలేదు. భర్త చనిపోయాక మిగిలింది ఐదెకరాలనీ. పైగాషావుకారుభద్రయ్యగార్కి రెండు వేలు అప్పు తీర్చాలన్న విషయం విన్న శారదాంబ వణికిపోయింది. విజయ్ బాబు చదువు, కూతురి కట్నం, సంసారపు ఖర్చు...అన్నిటికీ డబ్బు సమస్య ఎదురైంది. ఆమె సంబాళించు కోలేక వూళ్ళో వున్న అన్న శంకరం గారిని పిలిచి "విజయ్ పెద్దవాడయ్యే

వరకూ. యీ గొడవలలో నీవే చూడన్నాయ్యా అంటూ అప్ప చెప్పింది.

ఇప్పుడు శారదాంబ వచ్చి విషయం చెప్పి ఐదు వేలు కావాలంటూ అడిగింది. శంకరంగారు స్థంభించిపోయారా మాట విని.

"ఇప్పు డెలాగమ్మా !" కష్టంమీద అన్నా రాయన.

"ఏం చేయాలో తెలియటం లేదన్నయ్యా!"

శంకరంగారు కాస్సేపు ఆలోచించారు. అప్పుడే తొందరపడుతున్నాడు షావుకారు. మళ్ళీ యిప్పుడే ఐదు వేలు అప్పుగానైనా ఏవరైనా యిస్తారా! ఆస్తి తాకట్టు పెట్టి తేవాలి! అవసరమైతే చెల్లెలి సంసారంకోసం ఒకటో అరో తన పొలమూ అమ్మాల్సి వస్తుందేమో !

"నేను చూస్తా నాసంగతి పదమ్మా!" అంటూ శారదాంబను పంపించివేశాడు

తల్లి ముఖం చూచి సంగతి గ్రహించి నిట్టూర్చింది అపర్ణ.

* * *

తమకు జన్మ నిచ్చి, తమ భవిష్యత్తు కోసం పాటుబడే తల్లి దండ్రులఋణం ఎంతచేసినా తీర్చుకోలేము. లోపాలున్న వ్యక్తులన్నా యీసడించుకొని హీనంగా చూస్తారు చాలామంది. పత్రదం అలాంటివాడు కాదు. లోపం లేని రూపం వుండదన్న విషయం యింటర్ వరకూ చదువుకున్న చంద్రానికి బాగా తెలుసు. అందుకే తల్లి దండ్రులలో వున్న 'కట్నపిశాచి'ని బ్రేలెట్టి చూపించలేక పోతున్నాడు. శంకరం డబ్బు యీ సంవత్సరంలో సర్దుతానని మాట యిచ్చిన తరువాత రామభద్రమ్మగారు సమాధానపడి యింటికి తిరిగివచ్చింది.

ఆరోజే అపర్ణ వున్నదాంట్లో ఆడంబరంగానే చీరెసారెలు పట్టించుకొని అత్తగారింటికి వచ్చింది. అంతస్థుకి తగిన సారెకాదని మామగారు గోణిగారు. తోడికోడలు యీసడించింది. అపర్ణ వచ్చిందని ఆ యిట్లో సంతోషించినవారు యిద్దరే. చంద్రం ఆతని చెల్లెలు అరుణ. 'వదినా, వదినా' అంటూ అపర్ణ కొంగు పట్టుకునే తిరిగింది అరుణ. అరుణకి పదమూడో సంవత్సరం. ఎనిమిదో తరగతి చదువుతోంది.

"చూశావా వదినా! అరుణకు తెచ్చిన బట్టలు. చిన్నపిల్ల యితే మాత్రం తక్కువరకం తేవాలా! అయినా లేమి బుద్ధులకి మంచి వేం వస్తాయిలే." అంటూ అరుణ వంశంపైనే ఓ మాటి బాణం వేసింది అత్తగారు... ఆ రోజులలా ఆమె మాటలు

చూసే వున్నారు.... చంద్రం ఏమీ మాట్లాడలేదు.

రాత్రి భోజనాలయేసరికి పదయింది. రామభద్రమ్మగారి నోరు విశ్రాంతి తీసుకుంది అప్పటికి. ఆ సాధింపు లెప్పుడూ కని విని యెరుగని అపర్ణ భయపడిపోయింది. చంద్రం వచ్చేసరికి గదిలో చాపమైన పడుకొని కుమిలి పోతోంది. చంద్రం రాక చూచి లేచి కూర్చుంది ఆమెస్థితి అర్థం చేసుకున్న చంద్రం "పూలు పెట్టుకోలేదేం అపర్ణా?" అంటూ ఆమె తలలో పూలమాల పెట్టబోయాడు.

అపర్ణ మాట్లాడలేక పోయింది. "ఏం అపూ! యిటువంటి వాడెందుకు దొరికాడని విచారిస్తున్నావా!" అన్నాడు చంద్రం ఏభావమూ వ్యక్తం కానీయకుండా.

అపర్ణ చటుక్కున తలఎత్తి చంద్రం కళ్ళల్లోకి చూస్తూ "నా జీవితంలో దొరికిన రత్నం యిదొక్కటే అని తెలిస్తే యిలా అనేవారుకారు మీరు," అంది భర్తహృదయం పైన తల ఆన్చుతూ.

చంద్రం ఆశ్చర్యంగా ఆమె తల పైకెత్తి. "కోపం వచ్చిం దనుకుంటూ. నన్ను కాసింతసేపటివాళ్ళు నా మీద అలిగినా, శపించినా యిష్టమే నపూ! అందుకే అలా అడుగగలిగాను." అన్నాడు. చంద్రం లేచి మంచంమీద కూర్చున్నాడు. అపర్ణ దగ్గరిలోవున్న ఆ పాదాల్ని కళ్ళ కద్దుకొంది. ఆతడు "అదేం పని" అంటూ ఆమెను లేవనెత్తి ఆప్యాయంగా ప్రక్కన కూర్చోబెట్టుకున్నాడు.

"అమ్మ విషయంలో నీ మనసు గాయపడిందేమో! ఆవిడ వైఖరే అంత. నువ్వు భరించాల్సిందే. ఆమెలో ఎంత తిరస్కృతి వుంటుందో అంత వాత్సల్యమూ వుంది." అన్నాడు చంద్రం దీపం చుట్టూ మూగే కీటకాలనూ చూస్తూ.

"నన్ను భరించగల్గిన అమృత మూర్తిని ప్రసాదించిన ఆ మమతామయిని పూజించుతాను కాని... మానవ సహజ స్వభావం ఆమె వైఖరికి విచారించకుండా వుండనియలేదు నన్ను. కాని ప్రతీకారం మాత్రం చేయ దా స్వభావం," ఆమె కంఠంలో స్థిరత్వం పొంగి పొరలింది.

"అపర్ణా" అంటూ చంద్రం ఆమెను తన హృదయానికి హత్తుకున్నాడు.

"ఇంత మంచి దైవం ప్రత్యక్షమౌతాడని నే నెప్పుడూ అనుకోనే లేదు." అనుకొంటాదామె. పైకే అభే

సింది. ఆమె స్వరం మధురంగానూ, ఆనందపూరితంగానూ వుంది.

"చూడపర్ణా! మగవాళ్ళ నింతగా పొగిడితే వాళ్ళకి వున్న మంచి గుణాలు ఎగిరిపోయి ఆడవాళ్ళంటే తేలికభావం ఏర్పడుతుంది."

"ఊఁ! భలేవారే!...సరే... నా కొక్క వాగ్దానం చెయ్యాలి మీరు," అందామె వణుకుతూన్న కంఠంతో, చంద్రంనే చూస్తూ.

"మళ్ళీ ఏం వరం కావాలి? భక్త శిఖామణికి." ఇద్దరూ నవ్వుకొన్నారు.

అపర్ణ తెల్లని చేతివ్రేళ్ళు చంద్రం నల్లని జుట్టుతో నాట్యమాడాయి కొన్నినిమిషాలు. రెండు హృదయాలు పరవశంతో పొంగిపోయాయి. ఆమె కళ్ళల్లో ఏవో భావాలు!

"నా జీవితపర్యంతం మీ పూజతో గడపటానికి అనుమతి నిస్తారా?" అపర్ణ కంఠం జీరపోయింది.

"మీరు అలా చేయరని తెలుసు గానీ...ఏమిటో నా ధైర్యమే నన్ను భయపెడుతోంది. నా జీవిత చరమాంకమైనా మీ సన్నిధిలో ముగిసిపోనివ్వండి." అంది ఆమె తన ముఖాన్ని అతని చేతుల్లో దాచుకొంటూ.

"పిచ్చిదానా! నన్ను ఆజ్ఞాపించేదే నువు అయినప్పుడు యీ వాగ్దానాలెందు కసలు! నా జీవితమే నీవైతే నాలోనుండి నీ వెలా పోతావు. ఆ విషయం యీ నీ ఆజ్ఞానువర్తిని కఠినుణ్ణి చేయ దెప్పుడూ." చంద్రం అపర్ణ కన్నీళ్లు తుడిచాడు.

"ధన్యురాలిని; కోరిన వరం, లభ్యమైన వరాన్ని జాగ్రత్తపరచుకోవటం, పూజించుకోవటం నాజీవితకర్తవ్యం." అరమోడ్పు కళ్ళతో దివ్యలోకంలో కిన్నెరకాంత మాట్లాడినట్లు మాట్లాడింది.

(సశేషం)

